ANDHRA PRADESH HIGHER EDUCATION
REGULATORY AND MONITORING COMMISSION
III Floor, Sree Mahendra Enclave, NRI Block (C-Block),
NH-16, Tadepalli, Guntur District - 522501
Office Telephone: 08645 274443 Email Id: aphermc@gmail.com

# ప్రెస్ నోట్

## డిగ్రీ మరియు పీజీ కళాశాలలు అందిస్తున్న కోర్సుల ఫీజు ధృవీకరణ తప్పనిసరి - ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా నియంత్రణ మరియు పర్యవేక్షణ కమిషన్ (APHERMC)

ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా నియంత్రణ మరియు పర్యవేక్షణ కమిషన్ (APHERMC) వారిచే మార్చి 28 నుండి రాష్ట్రంలో గల ఉన్నత విద్యాసంస్థలు అందిస్తున్న వివిధ ప్రోగ్రామ్స్ కు సంబంధించి ఫీజుల నియంత్రణ కార్యక్రమము ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం జరుగుతున్నది. ఇప్పటివరకు అగ్రికల్చరల్, హార్టికల్చరల్, మెడికల్, డెంటల్, ఇంజనీరింగ్, ఎంబీఏ మరియు ఎంసీఏ, ఎడ్యుకేషన్, ఫిజికల్ ఎడ్యుకేషన్, లా కాలేజీలు అందిస్తున్న ప్రోగ్రామ్ లకు సంబంధించి విద్యార్థులు చెల్లించవలసిన ఫీజులకు సంబంధించిన "పర్సనల్ హియరింగ్స్"ను పూర్తి చేయడం జరిగింది.

మే ఒకటో తారీకు నుండి డిగ్రీ, పీజీ కోర్సులు అందిస్తున్న డిగ్రీ మరియు పీజీ కాలేజీలకు విద్యార్థులు చెల్లించవలసిన ఫీజుల నియంత్రణకు సంబంధించిన "పర్సనల్ హియరింగ్స్" ఈనెల 8వ తారీకు వరకు జరుగుతాయి. ఈ సమాచారాన్ని రాష్ట్రంలో గల అన్ని డిగ్రీ మరియు పీజీ కళాశాలలకు ఈమెయిల్ ద్వారా పంపించడమే కాక కమిషన్ వెబ్సైట్లో కళాశాలలకు సంబంధించిన సమాచారాన్ని చూపడం జరిగింది.

కళాశాలలు వారికి నిర్దేశించిన తేదీలలో "పర్సనల్ హియరింగ్స్" కు ఏ కారణం చేతనైనా హాజరు కాని వారు, ఈ నెల 8 వ తారఖు లోపు కమిషన్ ముందు హాజరు కావచ్చును.

అడ్మిషన్/ప్రవేశాల కౌన్సెలింగ్ ప్రక్రియకు హాజరు కావడానికి, విద్యార్థులను డిగ్రీ మరియు పీజీ కళాశాలలో అందిస్తున్న కోర్సులలో చేర్చుకోవడానికి, ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా నియంత్రణ మరియు పర్యవేక్షణ కమిషన్ తప్పనిసరిగా ఆయా కళాశాలలు అందిస్తున్న కోర్సులకు విద్యార్థులు చెల్లించవలసిన ఫీజులను ధృవీకరించాల్సి ఉంటుంది.

విద్యార్థులు చెల్లించవలసిన వివిధ కోర్సులకు సంబంధించిన ఫీజులను కమిషన్ ధృవీరించని పక్షంలో ఆయా కోర్సులకు కామన్ ఎంట్రన్స్ టెస్ట్ కౌన్సెలింగ్ లలో ప్రదర్శించడానికి/చూపించడానికి గానీ విద్యార్థులను చేర్చుకోవడానికి డిగ్రీ మరియు పీజీ కళాశాలలకు సాధ్యంకాదు.

04-05-23

తాడేపల్లి,
తేదీ: 04.05.2023

మెంబర్ సెక్రటరీ
APHERMC

MEMBER SECRETARY (FAC)
(A.P. HIGHER EDUCATION REGULATORY
AND MONITORING COMMISSION)